ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–3                                    3, నవంబరు, 2014

నిర్మాణంలో ఉన్న ఛత్తీస్‌గఢ్ కొత్త రాజధాని నగరం నయా రాయపూర్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సోమవారం సాయంత్రం సందర్శించారు. 5,000 కోట్ల రూపాయల వ్యయంతో 8,000 హెక్టార్లలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కొత్త రాజధాని నగరాన్ని నిర్మిస్తున్నది. మహానది భవన్ పేరుతో నిర్మిస్తున్న సెక్రటేరియట్ తో పాటు రహదారులు, సోలార్ లైట్లు, ఎల్ఇడిసోలార్ లైట్లు, ఐటి పార్క్, సరస్సులు, ఉద్యానవనాలు, జంగల్ సఫారి, కల్చరల్ మ్యూజియం, అసెంబ్లీ తదితర నిర్మాణాలను కేసిఆర్ పరిశీలించారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి, మొక్కల పెంపకానికి, పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సరస్సులు కలుషితం కాకుండా చూసుకోవాలని సూచించారు. నయారాయపూర్‌లో మొక్క నాటారు. సెక్రటేరియట్‌లో విజిటర్స్ రిజిష్టర్‌లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని రాశారు.

-----------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం